# కాంగ్రెస్‌లో జోష్









# మనం ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం । 28 । జూన్ । 2023 । పేజీలు : 9


### ఉమ్మడి జిల్లాలోనూ అదే పరిస్థితి
### పొంగులేటి చేరనుండడంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం
### కదలిస్తున్న సిఎల్‌పి నేత భట్టి పాదయాత్ర
### పీపుల్స్ మార్చ్ ముగింపు, పొంగులేటి చేరిక సభకు సమాయత్తం
### బిఆర్‌ఎస్ ఆవిర్భావ సభను తలదన్నేలా నిర్వహించాలని ప్లాన్

**ఖమ్మం, జూన్ 27(మనం బ్యూరో) :** అటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర, ఇటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరేందుకు నిర్ణయం...కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. బలమైన క్యాడర్ కలిగిన పొంగులేటి కాంగ్రెస్‌లో చేరనుండడంతో భారీ కదలిక వచ్చింది. జూలై 2న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు సమామత్తమవుతున్నారు.

గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, మిత్రపక్షాలకు కలిపి 8 స్థానాలు వచ్చాయి. ఖమ్మంలో టిఆర్ఎస్, వైరాలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మధిర, భద్రాచలం మినహా మిగతా వారంతా అధికార పార్టీలోకి చేరిపోయారు. కాంగ్రెస్‌కు సంస్థాగతమైన బలం ఉండడం, మిత్రపక్షాలు కలిసి 2లో..

# పోడు భూములకు పట్టాలు

### 30న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంపిణీ
### భద్రాద్రి కొత్తగూడెంలో 1,51,195 ఎకరాలకు పట్టాలు
### 50,595 మంది గిరిజనులకు లబ్ధి
### ఖమ్మం జిల్లాలో 6589 మంది లబ్ధిదారులు



**ఖమ్మం, జూన్ 27(మనం బ్యూరో) :** అటవీ భూములపై ఆధారపడిన వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నేపథ్యంలో ఈ నెల 30న పట్టాలు అందచేయనున్నారు. గతంలోనే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసి పట్టాల పంపిణీకి సమాయత్తమైంది. భద్రాద్రి జిల్లాలో 50,595 మందికి గాను 1,51,195 ఎకరాలకు పోడు పట్టాలను అందచేయనున్నారు. గతంలో పోడు పట్టాల కోసం 83,341 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పరిధిలో 2.97 లక్షల ఎకరాల భూమి సాగులో ఉందని గుర్తించారు. ఇందులో 65616 మంది గిరిజనుల దరఖాస్తులు కాగా 17725 మంది గిరిజనేతరుల దరఖాస్తులు ఉన్నాయి. వీటన్నింటినీ పరిశీలించిన అనంతరం గిరిజన రైతులకు సంబంధించిన 50595 దరఖాస్తులకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ దరఖాస్తుల పరిధిలో 1,51,195 ఎకరాలకు ఈ నెల 30న మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పోడు పట్టాలను అందచేయనున్నారు.

ఖమ్మం జిల్లాలో 6589 దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలంలో 13 పంచాయతీల్లో 694 మందికి పట్టాలు అందచేయనున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి మండలంలో 12 పంచాయతీలకు గాను 801, సత్తుపల్లి మండలంలో 5 పంచాయతీల్లో 1196 మందికి, తల్లాడ మండలంలో ఒకరికి, వేంసూరు మండలంలో ఒకరికి 2లో..




# గోదావరి వరదలపై కలెక్టర్ సమీక్ష

### -ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలి
### -ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనం ప్రతినిధి) :** గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస 2లో..

# కూరగాయల ధరలు పైపైకి...



### సామాన్యుడు జీవనం సాగేదెలా
### కేజీ టమాట 100, మిర్చి 180
### కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వ్యాపారులు

**మణుగూరు, జూన్ 27 (మనం న్యూస్) :** కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు..అన్న పాట చందంగా మార్కెట్‌లో కూరగాలయ ధరలు ఆకాశ్నంటాయి. వంద రూపాయలకు కిలో సరుకులు కూడా రావడం లేదు. రోజు రోజుకూ ధరలు మండిపోతున్నా యి.

పినపాక నియోజకవర్గ మారుమూల ప్రాంతం చుట్టూ ప్రక్కల ఉన్న ప్రజలు నిత్యవసరాలలో ఒకటైన కూరగాయలు కొనాలంటే భయపడుతున్నారు. సామాన్యుడు కూరగాయలు కొనడానికి దుకాణానికి వెళ్తే కేజీ టమాట 100, మిర్చి 180 చెరువులో ఉండటంతో ప్రజలు కూరగాయలు కొనాలంటే బెంబేలెత్తుతున్నారు. ఇదేవిధంగా కూరగాయలు పెరుగుతూ ఉంటే సామాన్యుడు జీవితం గడిచేది ఎలా అని వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశనంటుతున్నాయి. కూరగాయలు పండించిన రై తుకు మాత్రం ఏం లాభం లేదు. ప్రయాణ ఖర్చులు భారం అధికం అవు తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు అన్నింటిపై పడుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. కూరగాయలు, పప్పులు, నూనెలు ఇలా ప్రతి ఒక్కదాని ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాలకు పోషణ ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి. రోజు కూలీ నాలి చేసికొని బతికే కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. నలుదిక్కులా నాలుగు రేట్లు ఉన్నాయి. ఎక్కడి ప్రాంతాన్ని బట్టి అక్కడ కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దీనికి అంత కారణం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అన్ని రకాల వాటిపై ప్రభావం పడింది. చికెన్ కిలో రూ.280 నుంచి రూ.300 అమ్ముతున్నారు. మటన్ కిలో రూ.750 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారు. మరో వైపు వంట నూనెల ధరలు ఏమాత్రం తగ్గడం లేదు. ఒక్కో ప్యాకెట్‌పై సరాసరిగా రూ.80 నుంచి 100 వరకు పెరిగాయి. సన్‌ఫ్లయిర్ ఆయిల్ లీటరు రూ.192 నుంచి రూ.200 వరకు చెల్లించాల్సి వస్తుంది. పామాయిల్ లీటరు రూ.156 నుంచి రూ.165 వరకు ఉంది. పల్లీ నూనె గతంలో లీటరు వందలోపు ఉండగా ప్రస్తుతం రూ.185 దాటింది. పాత స్టాక్ను సైతం కొత్త ధరల ప్రకారం అమ్ముతున్నారు. ఇక కంది పప్పు కిలో రూ.106, పెసర పప్పు కిలో రూ.105, శనగ పప్పు కిలో 2లో..

# గోదావరి వరదలపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లును అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్దంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లో లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్ర పరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లును అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లును పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యామ్మయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ అశోక్ చక్రవర్తి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా, తదితరులు పాల్గొన్నారు.

# వందనంలో కాంగ్రెస్‌లో చేరికలు

**చింతకాని, జూన్ 27(మనం న్యూస్) :** చింతకాని మండలం వందనం లో బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భాషా ఆధ్వర్యంలో 50 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజల్లో మార్పు సుస్పష్టంగా కనిపిస్తుందని, అందుకు నిదర్శనమే వందనం గ్రామంలో భాషా ఆధ్వర్యంలో చేరికలని పేర్కొన్నారు. ప్రజల కోసమే భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారన్నారు. నాడు రాజన్న రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల బాధలు తెలుసుకొని వారికి ఏమి కావాలో అవి ఇచ్చారు, అలాగే భట్టి కూడా పేదల కష్టాలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు.



ప్రజలు కోసమే ఎంత కష్టమైనా, కాళ్ళకు బొబ్బలు ఎక్కినా కూడా భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారన్నారు. మహిళలకు గ్యాస్ ధర తగ్గాలి అన్నా,రైతులకు రుణమాఫీ కావాలి అన్నా యువతకు ఉద్యోగాలు కావాలి అన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసింది అంటే భట్టి విక్రమార్క వల్లనేనన్నారు. పాదయాత్ర ముగింపు సభకు భారీగా తరలి రావాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రాబల్యం పెరిగిందని, భట్టి పాదయాత్ర కు ముందు, తరువాత అనేలా ఉందన్నారు. నాడు మంత్రి పదవి రాలేదు అని తెలంగాణ ఉద్యమం కెసిఆర్ కి గుర్తుకు వచ్చింది...తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ లో పార్టీ విలీనం చేస్తా అన్నాడు, దళిత ముఖ్యమంత్రి అన్నాడు...కానీ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ను కాదని ప్రజలు కెసిఆర్ ను నమ్మి మోస పోయారు...దళితులు రాష్ట్రం



పలించలేరు అని కెసిఆర్ నే ముఖ్యమంత్రి అయ్యాడు... .కెసిఆర్ హామీలు అన్ని విస్మరించాడని విమర్శించారు. చాలా మంది నాయకుల వలన సాధ్యం కానీ వందనం కొదుమురు లిఫ్ట్ భట్టి తేచ్చారు...ఎక్కడో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీళ్ళు లిఫ్ట్ ద్వారా పొలాల్లో పాటించిన ఘనత భట్టి దన్నారు. ఈ కార్యక్రమంలో..జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున.టబు బాషా పాశం సంజీవ రెడ్డి, ఆవుల ఐతం రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో జోష్

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో మెజారిటీ స్థానాలను గెలుపొందింది. చాలా మంది ఎంఎల్ఏలు వెళ్లిపోయినా కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం చెక్కు చెదరలేదు. ఇప్పటికీ సాంప్రదాయకమైన ఓటింగ్ ఆ పార్టీకి కాపాడుతోంది. నాయకుల మధ్య విబేధాలున్నా, గ్రూపుల గోల ఉన్నా సామాన్య కార్యకర్త పట్టించుకోవడం లేదు. ఇదే కాంగ్రెస్ పార్టీకి ప్లస్ పాయింట్ అవుతోంది. ఈ నేపథ్యంలో బలమైన క్యాడర్ ఉన్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించడంతో ఆ బలం రెట్టింపయింది.

**గ్రూపు విబేధాలకు చెక్ పడేనా...**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భట్టి, రేణుక వర్గాలుగా చీలిపోయి ఉంది. అప్పుడప్పుడు రేణుకా వచ్చిపోతున్నారు తప్ప జిల్లాలో తిష్టవేసి ఉండడం లేదు. కార్యకర్తలకు మనోధైర్యం కల్పించడం లేదు. సిఎల్పి నేత భట్టి మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూనే మధిరపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టారు. మిగతా నియోజకవర్గాల్లో కార్యకర్తల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దీంతో మొన్నటి వరకు చాలా మంది కార్యకర్తలు, నాయకులు తటస్తంగా ఉన్నారు. టీపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నాక పార్టీలో కదలిక వచ్చింది. మరో పక్క కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూ సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తుండడం, అదే సమయంలో కర్నాటకలో కాంగ్రెస్ విజయం సాధించడంతో తెలంగాణలోని నాయకులకు ధైర్యమొచ్చింది. కష్టపడి పని చేస్తే విజయం సాధించగలుగుతామనే ఆత్మవిశ్వాసం దృఢంగా నాటకుపోయింది. అదే సందర్భంలో కార్యకర్తలను వెన్నంటూ ఉండి నడిపించే సరైన నాయకుడు లేకపోవడం మైనస్‌గా మారింది. ఈ నేపథ్యంలో మంది మార్బలం ఉన్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరుతుండడంతో కార్యకర్తల్లో కదనోత్సాహం కనిపిస్తోంది. జూలై 2న సభను జయప్రదం చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారు. రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి పదికి పది స్థానాలు గెలుస్తామని కింది స్థాయి నాయకులు చెబుతున్నా...జిల్లా స్థాయి నాయకులు కలిసికట్టుగా ఉంటారా, లేక గ్రూపు రాజకీయాలు నడిపి ఉన్నది పోగొట్టుకుంటారా అనే చర్చ నడుస్తోంది. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో మాత్రం జోష్ పెరిగిందనే చెప్పవచ్చు.

# పోడు భూములకు పట్టాలు...

(మొదటి పేజీ తరువాయి)

పట్టాలు అందచేయనున్నారు. వైరా నియోజకవర్గంలో ఏన్కూరు మండలంలో ఏడు పంచాయతీల్లో 269 మందికి, కొణిజర్ల మండలంలో 11 పంచాయతీల్లో 1287 మందికి, కారేపల్లి మండలంలో 22 పంచాయతీల్లో 2101 మందికి ఇవ్వనున్నారు. కామేపల్లి మండలంలో ఐదు పంచాయతీల్లో 239 మంది దరఖాస్తులను గుర్తించారు. మొత్తంగా 77 పంచాయతీల్లో 6589 దరఖాస్తులను డిఎల్‌సి గుర్తించింది.

# కూరగాయల ధరలు పైపైకి

(మొదటి పేజీ తరువాయి)

రూ.70, మినప పప్పు కిలో రూ. 106 ధరలున్నాయి. నూనెలను కొన్ని ప్రాంతాల్లో కృత్రిమ కొరతను సృష్టి స్తున్నారని పలు పట్టణాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వ్యాపారుల కృత్రిమ కొరత**

కృత్రిమ కొరతను సృష్టించి అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేద ప్రజలు విలవిల లాడుతున్నారు. చాలీచాలని జీతాలతో గడుపుతున్న కుటుంబాలపై భారం పడుతున్నది. నెలకు సరిపడా ఇంటి సరుకులు ఇతరత్రా ఖర్చులకే తమ జీతాలు సరిపోతున్నాయని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుడికి తెలియకుండానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద చమురు ఉత్పత్తిదారుగా ఉన్న రష్యాపై ఐరోపా దేశాలు తీవ్ర స్థాయిలో ఆంక్షలు విధించడంతో చమురు ధరలు పెరిగి పలు దేశాలపై ప్రభావం పడింది. ఇదే అదనుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటు పోతునే ఉన్నది. వెంటనే ధరలన్నింటినీ తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.



# లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**నేలకొండపల్లి, జూన్ 27(మనం న్యూస్):** మండలంలోని మోటాపురం, సదాశివపురం గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఆర్ఐ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో విధుల నుంచి మినహాయించాలి

## – బిఎల్వో విధుల బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలి
## – ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య
## – ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనంప్రతినిధి) :** అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో విధుల నుంచి మినహాయించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. బిఎల్వో విధుల నుంచి అంగన్వాడీ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని, ఈ విధులకు సంబంధించి బకాయి అలవెన్సులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి జమలయ్య మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో విధులకు నియమిస్తూ పనిభారం మోపుతున్నారన్నారు. అదనపు విధులతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోందని, కేంద్రాల ఏర్పాటు లక్ష్యం నిరుగారిపోతోందని అన్నారు. టీచర్లకు బిఎల్వో విధులు కేటాయించి ఐదేళ్ళపాటు ఊడిగం చేయించుకొని కేవలం 2021కి సంబంధించి రూ.4 వేల 5 వందలు చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాలకు సంబంధించి బిఎల్వో వేతనాలు విడుదల శ్రమను దోచుకున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో బిఎల్వో విధులు నిర్వహిస్తున్న టీచర్లకు ఏడాదికి రూ.6 వేల గౌరవ వేతనం, ఇంటింటి సర్వేకు రూ.వెయ్యి, టీపీ–డీపీ బిల్లులులతోపాటు



పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేసినందుకు రూ.1,150లు చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికి చెల్లించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. బిఎల్వోలకు సంబంధించి గరుడ యాప్ వినియోగానికి స్మార్ట్ఫోన్, సిమ్, నెట్ ఛార్జీలు అతీతగతి లేకుండా పోయాయన్నారు. తక్షణమే బిఎల్వోకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, బిల్లులు విడుదల చేయాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఆటంకంగా మారిన బిఎల్వో విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోషియేషన్ జిల్లా నాయకులు గోనె మణి, రూపా, ప్రమీల, సరోజ, ప్రతిభ, భాగ్య, మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

# జీవం కోల్పోతున్న గోదావరి

## విషం కక్కుతున్న ఐటిసి కాగితపు పరిశ్రమ



**బూర్గంపహాడ్, జూన్ 27(మనం న్యూస్):** ఎందరో దాహార్తిని తీరుస్తున్న జీవనది గోదావరిలో సారపాక పేపర్ బోర్డ్ కర్మాగారం నుండి వెలువడే విషపదార్థాలు కలుస్తున్నాయి. శుద్ధి చేసి విడుదల చేయాల్సిన వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండానే గోదావరిలోకి పంపడంతో నీరు విషయంగా మారుతుందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి పున్నం చంద్ ఆరోపించారు. ఐటీసీ పేపర్ తయారీకి 40 రకాల రసాయనాలు ఉపయోగిస్తున్నారని నిత్యం 68000 లీటర్ల వ్యర్థ జలాలను ఐటిసి నుండి విడుదల అవుతున్నాయని అని తెలిపారు. రోజుకి కేవలం పదివేల లీటర్ల వ్యర్థ జలాలను మాత్రమే శుద్ధి చేస్తున్నారని తెలిపారు. మిగిలిన 58000 లీటర్ల విషపూరిత జలాలను వివిధ కాలువల ద్వారా గోదావరి నదిలో కలిపేస్తున్నారని పర్యావరణ ప్రేమికులు డి పున్నంచంద్ ఆరోపించారు. సారపాక, భద్రాచలం, బూర్గంపహాడ్, నాగినేని ప్రోలు ప్రజలు పూర్తిగా గోదావరి జలాలపై ఆధారపడి జీవిస్తున్నారు. అంతేకాకుండా గోదావరి నదికి దిగువ ప్రాంతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కి చెందిన పలు గ్రామాలకు గోదావరి నీరే త్రాగునీరు అని అన్నారు. సారపాక కేంద్రంగా గల ఐటిసి కాగితపు పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థ జలాలు గోదావరి నీటిలో కలుస్తుండడంతో ఆ నీటిని త్రాగిన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారు కాలుష్య నియత్రణ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. దీంతో ఈ ప్రాంతంలో పండే పంటలు పశువులు ఇచ్చే పాలు త్రాగే నీరు విషయంగా మారుతుంది దీనికి తోడు వాయు కాలుష్యం మరోవైపు భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు భద్రాచలం సారపాక నాగినేని ప్రోలు బూర్గంపహాడ్ ప్రాంతంలో నివసించే ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడటమే దీనికి తార్కాణం. ఐటీసీ నుండి ప్రత్యేక పైపులైను ద్వారా శుద్ధి చేయని జలాలను పంట పొలాల గుండా గోదావరి నదిలో కలిపేయడం కళ్ళకు కట్టినట్టు కనబడుతున్న అధికారులు స్పందించరు కార్పొరేట్ కంపెనీలకు దాసోహం అయి కాలుష్య నియంత్రణ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం అధికారులు పనిచేస్తున్నారని సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి పున్నంచంద్ ఆరోపించారు.

# మణుగూరు ఉపరితల గనిలో స్వచ్ఛత పక్వాడా

**మణుగూరు, జూన్ 27 (మనం న్యూస్) :** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలో ఈ నెల 16 వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహించబడే స్వచ్ఛత పక్షోత్సవాలు కార్యక్రమం మంగళవారం మణుగూరు ఉపరితల గని పరిసర ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఓపెన్ కాస్ట్ నందు పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు కలిసి ఓల్ విపిఆర్ క్యాంప్ చుట్టూ ఉన్న కలుపు మొక్కలను, చెత్త చదారాన్ని తొలగించి శుభ్రపరిచినట్లు అధికార ప్రతినిధి , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాస చారి , మేనేజర్ ఎంఎన్ఎస్ఓసి రాజేశ్వర రావు, సేఫ్టీ అధికారి భాస్కర్ , ఎంఎన్ఓసీ పర్యావరణ అధికారి కిషన్ రామ్ , ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి పిబి అవినాష్



మరియు ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫ్ లోడింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ కాంపిటేషన్లో యువత పాల్గొనాలి

## టిపిసిసి సభ్యురాలు సన్నం నాగమణి



**దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్):** రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్పై మండలంలోని గండుగులపల్లి గ్రామంలో టిపిసిసి సభ్యురాలు, జెడ్పీటిసి సున్నం నాగమణి అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగులు అర్జున్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమ సందర్భంగా సున్నం నాగమణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ లో యువత అంతా పోటీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే 2 లక్షలు రైతుల రుణమాఫీ, 5 లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ బండ, గిరిజన పోడు భూములకు హక్కుపత్రాలు, ధరణి పోర్టల్ రద్దు, నెలకు 4 వేలు నిరుద్యోగ భృతి చెల్లింపు, మొదటి ఏడాది 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ., 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతకి ఎలక్ట్రికల్ స్కూటర్, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు వర్తింపచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూకల కుంట్ల నాగబాబు, మండల ఓబీసీ అధ్యక్షుడు వెలివేలి శీను, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎస్కే సుకుర్ , చిలకా శీను ,చింతకాయల వెంకట్ , వేల్పుల శీను , ఇంటికా బాబురావు , కుంట రాజశేఖర్ , ఊకే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం 600 పెంచాలి




**దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్) :** వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనం 600 రూపాయలు పెంచాలనీ, 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి పదివేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దమ్మపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికులతో సదస్సు ప్రదర్శన నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరగటంతో వ్యవసాయ కార్మికుల ఉపాధి రోజురోజుకు తగ్గి పోతుందన్నారు. సంవత్సరంలో ఆరు నెలల పనులు ఉండటం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంలో పెట్టుబడి దారి కార్పొరేట్ల అనుకూల విధానాల వలన కంపెనీలకు లాభాలు రైతులకు వ్యవసాయ కార్మికులకు కష్టాలు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు లేవన్నారు. కనీసం కూలీ 600 ఉండాలని, కూలీలకు సమగ్ర చట్టం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు మండల కార్యదర్శి బండి ఆదినారాయణ, వడివి శ్రీను, వెంకటేష్, నారాయణ, గంగరాజు, చెన్నమ్మ, ఏడమ్మ, యశోద, బాలాజీ, శ్రీను, ఇంటికి సురేష్ ఇంటికి శ్రీను తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం ఆఫీస్ ఆవరణలో స్వచ్ఛత పక్వాడా



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనంప్రతినిధి):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి జూన్ 30 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా, వివిధ స్వచ్ఛతా పఖ్వాడ కార్య క్రమములు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బి రవీందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలోని పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎస్ ఓ టి జి ఎం జీవి కోటి రెడ్డి , కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు డీజీఎం (ఫైనాన్స్) టి రాజశేఖర్, డీజీఎం (ఐఈడి) ఎన్.మోహన్ , డీజీఎం (సర్వే) సదానందం, ఇంచార్జ్ పర్సోన్ డిపార్ట్మెంట్ బి మాధవ్ , ఐటీ మేనేజర్ శేషశ్రీ, పర్సన్ డిపార్ట్మెంట్ సీనియర్ పిఓలు మజ్జి మురళి , జి సుధాకర్, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు ఇతర జిఎం ఆఫీస్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలో పాల్గొనండి

## – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

## – 16 నుండి 35 సంవత్సరాల వారంతా అర్హులే



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనంప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నెల జూలై 2వ తేదీ నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. మంగళవారం ఉమెన్స్ కాలేజీ, ప్రియదర్శిని కళాశాలలోని విద్యార్థులను కలుసుకుని రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు, దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎడవెల్లి కృష్ణ మాట్లాడుతూ, స్థానిక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలు జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆన్లైన్లో కొనసాగుతుందని తెలిపారు.జనరల్ నాలెడ్జ్ను మెరుగపరుచుకునే లా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలో చింపచేయడం, భారతచరిత్ర, తెలంగాణ చరిత, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్,లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




**తిరుమలాయపాలెం, జూన్ 27 (మనం న్యూస్) :** రాష్ట్రంలో ముస్లింలకు ఇచ్చిన హామీలు రెండు నెలల్లో నెరవేర్చకపోతే బి ఆర్ ఎస్ కు ముస్లింలు ఓటు వేసేది లేదని ఇటీవల హైదరాబాదులో జరిగిన ముస్లింల జాయింట్ యాక్షన్ కమిటీ టీఎం జేఏసీ ప్రతినిధి షేక్ షకీల్ పాషా తెలిపారు. త్వరలోనే ప్రత్యామ్నాయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ముస్లిం డిక్లరేషన్ లోని డిమాండ్స్ ను చేర్చి తప్పకుండా నెరవేరుస్తామనే నమ్మకాన్ని కలిగిస్తే అటువైపు మద్దతు ఇచ్చే ఆలోచన చేస్తామన్నారు. జూన్ 25 న హైదరాబాద్ లోని మదీనా ఎడ్యుకేషన్ సెంటర్ లో ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున షేక్ షకీల్ పాషా..సలీమ్ పాషా, స్కైబాబ, మహమ్మద్ యూనుస్ కలిసి ముస్లిం ఇంటెల్లెక్చువల్స్ ముస్లిం సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సామాజిక ఉద్యమకారులు మలిదశ ఉద్యమకారులు షకీల్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లింలు ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయి తప్ప వారి అభ్యున్నతి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. బీసీల్లోని పేద ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్, రచయిత స్కైబాబ (షేక్ యూసుఫ్ బాబ) ఈ కృషియల్ టైంలో ముస్లింలు ఆచితూచి అడుగు వేయాలని పిలుపునిచ్చారు.రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన సలీమ్ పాషా ముందుగా తెలంగాణ ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున రూపొందించిన 18 డిమాండ్స్ / ప్రతిపాదనలను సమావేశం ముందు చదివి వినిపిస్తూ ఒక్కో అంశాన్ని వివరించారు. ఉద్యోగ సంఘం నాయకులు ఫారుఖ్ హుస్సేన్, సామాజిక ఉద్యమకారిని ఖాలిదా పర్వీన్, ప్రొ. అన్సారీ, ప్రొ. అన్వర్ ఖాన్, సామాజిక ఉద్యమకారులు డా. రియాజ్, ఓయూ రీసెర్చ్ స్కాలర్ మహమ్మద్ యూనస్, డా. ఇస్లాముద్దీన్, హనీఫ్ షేక్, షహబాజ్ అలీఖాన్, మౌలానా నదీమ్, ఖలీల్ భాయ్, ఫయాజుద్దీన్, షమీమ్ సుల్తానా, రవూఫ్ సాబ్, మౌలానా షఫీ తదితరులు మాట్లాడారు.

# ఆర్‌బిఐ ఆధ్వర్యంలో క్విజ్ పరీక్షలు

## విజేతలకు బహుమతులు పంపిణీ : ఎస్బిఐ మేనేజర్ ఇబ్రహీం..



**తల్లాడ, జూన్ 27(మనం న్యూస్):** తల్లాడలో భారత రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. తల్లాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ షేక్ ఇబ్రహీం నేతృత్వంలో ఏర్పాటు చేశారు. తల్లాడ, ఏన్కూరు మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆర్థిక సాహిత్య కార్యక్రమాల (ఆర్థిక అక్షరాస్యత) లో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పరీక్షలో ఎంపిక అయిన విద్యార్థులు జులై 4వ తేదీన ఖమ్మంలో జిల్లాస్థాయి పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. ఈ మండల స్థాయి పరీక్షలో మొదటి ప్రైజ్ జెడ్పిహెచ్ఎస్ కుర్నవల్లి పాఠశాల విద్యార్థులు బహుమతి కైవసం చేసుకున్నారు. వీరికి తల్లాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు 5000 రూపాయలు అందజేశారు. రెండవ స్థానం జడ్పిహెచ్ఎస్ తల్లాడ విద్యార్థులకు తృతీయ స్థానం 4వేలు జడ్పీహెచ్ఎస్ ఏనుకూరు విద్యార్థులకు తృతీయ 3000 అందించారు. అదేవిధంగా పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. తల్లాడ ఎస్బిఐ మేనేజర్ ఎస్ కె ఇబ్రహీం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్సులేటర్ గా సుమన్ నిర్వహించారు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షునిగా శనగ లక్ష్మణ్ నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ అధ్యక్షునిగా శనగ లక్ష్మణ్ ని నియమిస్తూ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవి నియామక పత్రాన్ని లక్ష్మణ్ కి అందించారు. ఈ సందర్భంగా శనగ లక్ష్మణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం తాను అనునిత్యం ప్రతి ఒక్క కార్యక్రమములో పాల్గొంటూ ముందుకు వెళుతున్నానని, తన యొక్క కష్టాన్ని గుర్తించి తనకు చుంచుపల్లి మండలం యస్సీ సెల్ అధ్యక్షులు బాధ్యతలు ఇచ్చినందున, పార్టీ పట్ల తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, పార్టీ కోసం అను నిత్యం శ్రమించి ముందుకు తీసుకొని వెళతానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు శ్రమిస్తానని, నా మీద నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన భద్రాద్రి జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికి, తనకు పదవి రావడానికి కృషి చేసిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరికి,మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్ కి, డిసిసి అధ్యక్షులు పొడెం విరయ్యకి టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకి మరియు స్టేట్ ప్రసిడెంట్ నగరికరి ప్రితంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు. అనంతరం జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదట జిల్లాకి విచ్చేసిన రవిని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బోమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఎల్డీఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడు బద్దు నాయక్ అకాల మృతి



**కూసుమంచి జూన్ 27(మనం న్యూస్):** తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కూసుమంచి మండల కార్యదర్శి మూడ్ గన్యా నాయక్ తండ్రి , మూడు బద్దు నాయక్ అకాల మృతిచెందారు. బద్దునాయక్‌కి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ,బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్, హలవత్ బాసు నాయక్, బానోతు జ్యోతి, గుగులోతు వీరు నాయక్,హలవత్ చాంప్లా నాయక్, సైదులు నివాళులర్పించారు.

# మెగా వైద్య శిబిరం ప్రారంభించనున్న జెడ్పీ ఛైర్మన్



**మధిర,జూన్27(మనం న్యూస్):** జడ్పీ చైర్మన్ కమల్ రాజు సూచనల మేరకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో ఎర్నెస్ట్ పాల్ నేత్రుత్వంలో భరత్ విద్యాసంస్థలు శీలం వెంకటరెడ్డి సౌజన్యంతో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, తొగరు వరలక్ష్మి ఓంకార్, మేడికొండ. కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక వద్ద బుధవారం ఉదయం 10గంటల నుండి మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ క్యాంపు నందు ప్రత్యేకంగా కాన్సర్ కు సంబందించిన అన్ని పరీక్షలు, మందులు, ఇతర అన్ని జబ్బులకు సంబందించిన పరీక్షలు ఉచితంగా మందులు ఇవ్వనున్నారు. ఈ వైద్య శిబిరాన్ని జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ ప్రారంభించనున్నారు. అత్యుత్తమ సేవలు అందించే వైద్య బృందంచే ఈ క్యాంపు నిర్వహించనున్నారు. మడుపల్లి పరిసర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# పి వై ఎల్ రాష్ట్ర మహాసభలు జయప్రదం కోరుతూ విస్తృతం ప్రచారం



**తిరుమలాయపాలెం, జూన్ 27 (మనం న్యూస్) :** మండల లోని బచ్చోడు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8 వ మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి అమలు చేయలేదని విమర్శించారు. సంఘం రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4,5 తారీకులలో ఇల్లందు పట్టణంలో జరుపుతున్నామని, వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా నాయకులు దారుమల్ల శంకర్,భగత్ సింగ్, సురేష్, శ్రీరాములు, వీరబాబు, అశోక్, గురవయ్య, జిల్లా ఉప్పయ్య, నందిపాటి ఉపేందర్ పాల్గొన్నారు



# బస్ డిపోలో 'మెగా రక్తదానం

**మధిర,జూన్27(మనం న్యూస్):** టీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు మెరుగైన సౌకర్యాలు సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం 'ఒకరి రక్తదానం-ముగ్గురికి ప్రాణదానం' అనే పేరుతో మధిర ఆర్టీసీ డిపోలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ దేవదానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బ్లడ్ డొనేషన్ శిబిరాల గురించి ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం మాట్లాడుతూ అన్ని దానాలలో రక్తదానం చాలా గొప్పదని, రక్తం అనేది కృత్రిమంగా ఉత్పత్తి చేయబడదని తెలిపారు. రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనని, అందరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలని సూచించారు.రక్తదానంపై అపోహలు వద్దని, 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సువారు ఎవరైనా సరే రక్తదానం చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంధంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం, డిపో సిబ్బంది రక్తదాన శిబిర సహాయకులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి



**వైరా టౌన్, జూన్ 27(మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో 1,3,4 వార్డులలో వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్వర్యంలో సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ భట్టి పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. జూన్ 2న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని భారీఎత్తున వైరా మున్సిపాలిటీ నుచి సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పోదిల హరినాథ్, బోళ్ళ గంగారావు,కన్నెగంటి నగేష్, పల్లపు కొండలు, అది ఆనందరావు, కోమరానేని కిరణ్, పమ్మి వెంకయ్య, ఏదునూరి కోటయ్య,షేక్ పండు,బ్రహ్మరాసి హనుమంతరావు,షేక్ అఫ్జల్, కాకాటి ఏసు,కోపెల్లి పాపారావు,రాయపూడి శ్రీను,ముత్యాల కోటి,మూడుముంతల సైదులు, వాడపల్లి నరసింహారావు, పదిమల వీరభద్రం మూడుముంతల కోటయ్య, సైదులు,దంతాల శ్రీను, పర్శా రాములు, మూడుముంతల రమణమ్మ, ఏదునూరి సీత, లక్ష్మి,అరుణ, తదితరులు పాల్గొన్నారు

# వైరా బస్టాండ్‌లో గంజాయి పట్టివేత



**వైరా టౌన్, జూన్ 27(మనం న్యూస్) :** వైరా ఆర్టిసి బస్టాండ్ లో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న 20 కేజీలు గంజాయిని ఎక్సైజ్ ఎస్ఐ కిరీటి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. చత్తీస్గఢ్ నుండి ముగ్గురు యువకులు ఒక యువతి 20 కేజీల గంజాయిని బ్యాగుల్లో హైదరాబాదుకు తరలించేందుకు భద్రాచలం బస్టాండ్ వద్దకు వచ్చి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులో గంజాయిని తరలిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు బస్సులను ఆకస్మిక తనిఖీ చేస్తుండగా వైరా బస్టాండ్ లోకి వచ్చిన భద్రాచలం ఆర్టిసి బస్సును చాకచక్యంగా అపి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్సులో తరలిస్తున్న నాలుగు బ్యాగులను ఇద్దరు యువకులు ఒక యువతి ని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసులు కన్నుగప్పి మరో యువకుడు పరారయ్యాడు. పట్టుబడిన వారు 19 సంత్సరల వయస్సు గల యువకులుగా గుర్తించారు. పట్టుకున్న గంజాయిని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి తరలించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. గంజాయి తరలిస్తున్న యువకులు పై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# మానసిక పరివర్తనతోనే ఉజ్వల భవిష్యత్తు

## -ప్రిన్సిపల్ మార్కండేయులు



**కారేపల్లి రూరల్, జూన్ 27 (మనం న్యూస్) :** కౌమార దశలో ఉన్న బాలుర మానసిక పరివర్తనతోనే వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని గాంధీనగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవ మార్కండేయులు అన్నారు. వాయిస్ ఫర్ గరల్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నారు. మంగళవారం శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో చదివే 8, 9 తరగతుల విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 10 రోజులపాటు అనేక అంశాలపై కౌన్సిలర్లు విద్యార్థులకు ప్రయోగాత్మక పూర్వకమైన బోధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాయ్స్ ఫర్ చేంజ్ కోఆర్డినేటర్ భాను మాట్లాడుతూ గాంధీనగర్, తిరుమలాయపాలెం, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పరివర్తన చెందిన బాలురకు సమాజంలో ఎదురయ్యే సవాళ్లు, ఆకర్షించే ఆకర్షణల పట్ల ఏ విధంగా ప్రశ్నించాలి, ఈ శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శశాంక్, చరణ్, అరవింద్, శివ, వైస్ ప్రిన్సిపల్ చింతా రామనాథం, ఉపాధ్యాయులు బి సురేంద్ర దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



# క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు

**కారేపల్లి, జూన్ 27 (మనం న్యూస్) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ అవేర్నెస్ లో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని పాఠశాలలకు క్విజ్ పోటీలు నిర్వహించారని ఈ పోటీలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తేజస్విని, చక్రధర్ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, గైడ్స్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులు శ్రీదేవి, శిరీష, చారిలను అభినందించారు. కాగా ఈ బహుమతి తో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నాలుగువేల రూపాయలు పారితోషకం లభించాయన్నారు. భవిష్యత్తులో సైతం పాఠశాల విద్యార్థులు ఇదేవిధంగా అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో ప్రోత్సహిస్తామన్నారు.





# దొరికిన సెల్ ఫోన్ అందజేత

**తిరుమలాయపాలెం, జూన్ 27 (మనం న్యూస్) :** మండలంలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన షేక్ యాకూబ్ పాషా అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం సమయంలో తన మొబైల్ ఫోన్ తిరుమలాయపాలెం - చింతపల్లి రోడ్డులో పాగుట్టుకున్నాడు. అట్టి మొబైల్ ఫోన్ పత్రిక విలేకరి పోలేపొంగు నాగరాజు కు దొరికింది. మొబైల్ పొచ్చులో లైసెన్స్, ఫాన్, ఏటీఎంతోపాటు నగదు ఉన్నది. అట్టి మొబైల్ మండల ఎస్ఐ వరాల శ్రీనివాస్ కు అందించాడు. సెల్ ఫోన్ పాగుట్టుకున్న వ్యక్తి పాషా వివరాలు పరిశీలించి, దొరికిన సెల్ ఫోన్, సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్లో అతనికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# క్విజ్ పోటీల్లో టివిఎం పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి

**మధిర,జూన్27(మనం న్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం, మధిర మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో స్థానిక టివిఎం పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. వీరికి ఆర్బిఐ వారు నగదు బహుమతిని ఎస్బిఐ మేనేజర్ సురేష్ అందించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# నేడు కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన

**ఖమ్మం, జూన్ 27(మనం న్యూస్):** పెన్షనర్ల జేఏసి ఆధ్వర్యంలో ఖమ్మం నూతన కలెక్టరేట్ ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ జేఏసి నేతలు పరిశ పుల్లయ్య. కళ్యాణం నాగేశ్వరరావు, ఎస్. రంగారావు, సత్యనారాయణ, జే. వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మంలో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కో ఆర్డినేటర్ టి. పురుషోత్తం పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఈ హెచ్ఎస్ వర్తింపజేయాలని, ఈహెచ్ఎస్ స్కీంను యూనివర్సిటీ, రిటైర్డ్ కళాశాలల అధ్యాపకులు, జిహెచ్ఎంసి, ఎయిడెడ్, మార్కెటింగ్ శాఖ పెన్షనర్లకు వర్తింపజేయాలన్నారు. 2022 జూలై ఒకటి నుంచి 2023 జనవరి ఒకటి నుంచి రావాల్సిన డిఆర్ను మంజూరు చేయాలన్నారు. రెండవ పిఆర్సిని నియమించి ఐఆర్ను ప్రకటించాలన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిసిని పునరుద్ధరింపజేయాలని డిమాండ్ చేశారు.రూ. 398ల స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరీతో పాటు పెన్షన్ ను వర్తింపజేయాలన్నారు. పెన్షనర్లందరికీ తెలంగాణ ఇన్సెంటీవ్ ను వర్తింపజేయాలన్నారు. పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీ 12 ఏళ్లకు కుదించాలని తెలిపారు. ప్రతినెల మొదటి తేదీన పెన్షన్ ను చెల్లించాలని తెలిపారు. 20 ఏళ్ల సర్వీసుకు పూర్తి పెన్షన్ను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సామాజిక సేవలో నామ దిట్ట

## నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ
## రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 27(మనం బ్యూరో) :** కార్మికుల కష్ట సుఖాలు ఎరిగిన నాయ కుడు ఎంపీ నామ నాగేశ్వర రావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వ రరావు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం టేకులపల్లిలోని కేసీఆర్ టవర్స్ ఆటో కార్మికుల అడ్డాలో మంగళవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో 212 మంది ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో నల్లమల మాట్లాడు తూ ఎంపీ నామ కార్మిక పక్ష పాతి అన్నారు. ఎంపీ నామ ఎప్పుడూ కార్మిక పక్షంగా ఉంటూ ఎప్పుడు ఏ కష్టమొ చ్చినా నేనున్నాంటూ వారిని ఆదుకుంటూ భరోసా కల్పించ డం ఆయన నైజమని అన్నారు. తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చరిత్ర నామాది అన్నారు. ప్రజా సేవలకు చిరు నామ నామ అన్నారు. సేవా కార్యక్రమాల్లో ఎంపీ నామ దిట్టా అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు,ఇలా అందరికీ ఏ కష్టమొచ్చినా ట్రస్ట్ నుంచి సేవలు అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. గత దశాబ్దానికి పైగానే ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పెద్ద ఎత్తున ట్రస్ట్ నేతృత్వంలో ఆటో, హమాలీ కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేయడం ఆనవాయి తీగా వస్తుందని నల్లమల చెప్పారు. గత రెండేళ్లుగా వారి అమ్మగారు నామ వరలక్ష్మి 'అమ్మ' పేరుతో విస్తృతంగా ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాల పంపిణీ చేయడం జరుగు తుందని చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో నామ ముత్తయ్య ట్రస్ట్ 1996 నుంచి క్రియా శీలక పాత్ర పోషిస్తూ ప్రజల జీవితాల్లో మమేకమవు తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ఎంపీ నామ గొప్ప మానవతావాదిగా అభివర్ణించారు. సమాజంలో యువతకు సమాన అవకా శాలు కల్పించడంలోనూ ఎంపీ నామ అగ్రభాగాన నిలిచారని అన్నారు. తను సంపాదించిన దానిలో ఎంతో కొంత పేద వర్గాలకు ఖర్చు చేస్తూ ఆద ర్శంగా నిలిచారని అన్నారు. పేదలను ఆదుకోవాలనే ఏకైక లక్ష్యంతో సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా భారీ ఎత్తున ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి వారం లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఘనత నామ నాగేశ్వరరావుకు దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైగా విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేద వర్గాలకు పంపిణీ చేసిన చరిత్ర నామాది అని నల్లమల పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు వాకదాని కోటేశ్వరరావు, టేకులపల్లి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల ఇన్చార్జి షేక్ రహీం, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్, టేకులపల్లి అడ్డా ఆటో వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు పొదిల నాగరాజు, ఉపాధ్యక్షులు ఎండీ యాసిన్, ప్రధాన కార్యదర్శి కొర్రి రామారావు, కోశాధికారి వారా నాగరాజు, కమిటీ సభ్యులు పిల్లి రామకృష్ణ, పొదిల గోపి, వీరారెడ్డి, షఫీ, డుంగ్రోత్ గోపీ, కే.వినయ్, గుంటి శ్రీను, వైబీ నాయుడు, పాల్గొన్నారు.

# క్రమశిక్షణాయుత పని విధానానికి నిదర్శనం ప్రసాద్

## – సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని



**ఖమ్మం, జూన్ 27(మనం న్యూస్):** క్రమశిక్షణాయుత పని విధానంతో ప్రసాద్ ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. పార్టీ కార్యాలయ అకౌంటెంట్గా 15 ఏళ్ల పాటు సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన ప్రసాద్ రావు వీడ్కోలు సమావేశంలో పోతినేని మాట్లాడారు. ఆదర్శ పని పద్ధతులతో పార్టీ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దారని చెప్పారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న సందర్భంలోనూ ప్రసాద్ ఆర్థికపరమైన ఆటుపోట్లు ఎదురుకాకుండా అకౌంట్సును సమర్థవంతంగా నిర్వహించారని చెప్పారు. 2008లో పార్టీ కార్యాలయం ప్రారంభించినప్పుడు అప్పటివరకు అకౌంటెంట్గా ఉన్న నాయకుడు వైదొలగడంతో ఆ బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనే ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. అటువంటి సమయంలో నాయకుల సూచన మేరకు ప్రసాద్రావుకు బాధ్యతలు అప్పగించామని, అప్పటికి ఆయనకు అకౌంటెంట్గా ఎలాంటి అనుభవం లేనప్పటికీ ఎంతో ఉన్నతంగా విధుల్ని నిర్వహించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి పార్టీ మహాసభ 2012లో ఖమ్మంలో నిర్వహించినప్పుడు గానీ, ముదిగొండ భూపోరాట అమరుల కుటుంబాల కోసం నిధులు సమీకరించినప్పుడు గానీ, 10 టీవీ షేర్ హోల్డర్లకు డబ్బులు ఇచ్చినప్పుడు కానీ... అనేక పర్యాయాలుగా జరిగిన ఎన్నికలప్పుడు, బోడెపూడి విజ్ఞాన కేంద్రం నిర్వహణ, కరోనా సమయంలోనూ పార్టీ ఆర్థిక వ్యవహారాలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రసాదరావు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. అందుకే సన్మానాలు సత్కారాలకు కమ్యూనిస్టు పార్టీలు ప్రాధాన్యత ఇవ్వనప్పటికీ ప్రసాద్ లాంటి వ్యక్తిని సత్కరించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద్ రావు–రమాదేవి దంపతులు శేష జీవితాన్ని ఆనందమయంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీవీకే బాధ్యులు వై. శ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శివన్నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన తాటి



**దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్) :** దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో పాయం సూరిబాబు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో వారిని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి 10 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోయం నారాయణ , వాడే తిరుపతి రావు ,చాప చల్మారావు , ఊకె బుల్లిబాబు , ఊకె రామచంద్రం పానుగంటి రాంబాబు , మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తో కలసి నామ పూజలు

## పండరీపురం పర్యటనలో నామ బిజీబిజీ



**ఖమ్మం, జూన్ 27(మనం బ్యూరో) :** మంగళవారం నాటి మహారాష్ట్ర పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్తో బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ లీడర్ నామ నాగేశ్వరరావు కలసి స్థానికంగా ప్రత్యేకించి,అపూర్వ రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని చోట్లా కేసీఆర్ తో కలసి ఎంపీ నామ పాల్గొన్నారు. కేసీఆర్ ఇవాళ ఉదయాన్నే పండరీపూర్కు చేరుకుని శ్రీవిట్టల్ రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. దైవ దర్శనం కోసం సీఎం ఆలయం ఆవరణలోని దుకాణ సముదాయాల నడుమ నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వృద్ధ భక్తుడు ఆయనకు విఠలేశ్వరుడు, రుక్మిణీ అమ్మవార్లతో కూడి ఉన్న ప్రతిమను బహూకరించారు. సీఎం కేసీఆర్ ఎంతో వినమ్రంగా వృద్ధుడి నుంచి ఆ ప్రతిమను స్వీకరించారు. అంతకుముందు ఆలయ సమీపంలో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ శ్రేణులు వాహనం దిగి ఆలయం ఉత్తర ద్వారం దాకా నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా స్థానికులు సీఎంను చూసేందుకు పోటీపడ్డారు. సీఎం కేసీఆర్ దారికి ఇరువైపున ఉన్న ప్రజలకు అభివాదం చూస్తూ ముందుకు కదిలారని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు.కాగా ఈ సందర్భంగా ఎంపీ నామను ఘనంగా శాలువా తో సన్మానించారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన





**ములకలపల్లి,జూన్ 27 (మనం న్యూస్):** మండలంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ముందుగా జగన్నాథపురం పంచాయతీ రేగులకుంట గ్రామంలో పర్యటించారు. రేగులకుంట గ్రామానికి బిటి రోడ్,అంతర్గత రోడ్లు, మంచి నీటి సమస్యను మరియు ఇతర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పనులకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ములకలపల్లి లోని కేసీఆర్(డబల్ బెడ్ రూమ్ ఇళ్లు)కాలనీలో పర్యటించారు.స్థానికులు అక్కడ నెలకొనివున్నటువంటి డబుల్ బెడ్ రూమ్ కాలనిలోకి నీటి వరద ,ఇంటి పట్టాలు,కరెంట్ సమస్యలను వివరించగా అన్ని ఓపికగా విన్న ఎమ్మెల్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్.బి.ఐ పోటీ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**పినపాక, జూన్ 27(మనం న్యూస్ ):**ఆర్బిఐ పోటి పరీక్షలో ఈ. బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.నాగబాబు, బి.సాత్విక డివిజన్ స్థాయిలో రెండవ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ చాటడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ కె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



**మధిర,జూన్27(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా తిమ్మాపురం గ్రామం పాదయాత్రలో పాల్గొనటానికి భట్టి విక్రమార్కతో కలిసి పాదయాత్ర చేయడానికి మంగళవారం మధిర పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్ళారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ,పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, డివిజన్ కమిటీ అధ్యక్షులు బండారు నరసింహారావు, బొల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, పగిడిపల్లి డేవిడ్, సంపసాల రామకృష్ణ, సుంకర సునీల్ వెళ్లారు.

# జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యకి ఘన సన్మానం

**ఇల్లందు, జూన్ 27 (మనం న్యూస్):** ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్, కోరం కనకయ్యకు మంగళవారం ఇల్లందు పట్టణ మహిళలు ఘనస్వాగతం పలికారు. కనకయ్య వర్గీయులు బోళ్ళ సూర్యం మడుగు సాంబమూర్తి మాట్లాడుతూ జూలై రెండవ తేదీన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్న సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గల ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీ ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఇల్లందు పట్టణానికి వీచ్చేసిన మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.



ఇదే తరుణంలో పట్టణ పరిధిలోని హమాలీ సంఘం నాయకులు జెడ్పీ చైర్మన్ ని శాలువాలతో సన్మానించి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కొరం కనకయ్య నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లా కేంద్రంలో వచ్చే నెల రెండో తేదీన నిర్వహించబోయే భహిరంగ సభకు కార్యకర్తలను,కాంగ్రెస్ పార్టీ అభిమానులను అధిక సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు...అనంతరం పట్టణంలోని జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి జగదాంబ సెంటర్ వద్దగల తెలంగాణాతల్లి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ,వైఎస్సార్, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం నాయకులు అభిమానులు జగదాంబ సెంటర్ కూడలి వద్ద భాణాసంచాలు, టపాసులు కాలుస్తూ, జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు... ఈ కార్యక్రమంలో కోరం కనకయ్య వర్గీయులు అభిమానులు మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయి అవార్డు

## – కాపు సీతాలక్ష్మిని సన్మానించిన టిబిజికెఎస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం సానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డు మను సాధించి, రాష్ట్ర మంత్రులు కేటీఆర్ తలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరుల చేతులమీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మిని టిబిజికెఎస్ నాయకులు శాలువా కప్పి స్వీట్స్ తినిపించి పూలబొకేతో ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ .ప్రస్తుత పాలకమండలి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో, కృషితో, కొత్తగూడెం పట్టణ ప్రజల సహకారంతో ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి కొత్తగూడెం మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రంపై నిలపాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో టిబి జీకే ఎస్ 11 కమిటీ సభ్యులు కాపుకృష్ణ, రవికుమార్, రాజశేఖర్, ఫయాజ్ ఉద్దీన్, జన్ను కుమార్ సంపత్,పిల్లి ప్రకాష్, చలం,నాగ మల్లేశ్వరరావు, టిఆర్ఎస్ రాజు, గౌస్, మైరుద్దీన్, చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, సూరిబాబు, దొమ్మేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలి

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్

**నేలకొండపల్లి, జూన్ 27(మనం న్యూస్) :** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ ఈనెల 29న ఖమ్మం జిల్లాలో అడుగుపెడుతున్న భట్టివిక్రమార్కకి ఘన స్వాగతం పలకాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క గురువారం సొంత జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటారన్నారు. జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలకాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆయన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టారని, పాదయాత్ర ద్వారా స్వయంగా ప్రజా సమస్యలను తెలుసుకుని వారిని చైతన్యవంతం చేస్తున్నారన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పాదయాత్ర ద్వారా ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు భట్టి కూడా ఈసారి తన పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడం ఖాయమన్నారు. భట్టి పాదయాత్ర తర్వాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీలో అందరినీ ఒక తాటిపై తీసుకువచ్చిన ఘనత బట్టిదేనన్నారు. జూలై 2న ఖమ్మంలో జరిగే పీపుల్స్ మార్చ్ ముగింపు బహిరంగ



సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, కొంతమంది ముఖ్యమంత్రులు కూడా హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, ఓబీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటీ శేఖర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,రూరల్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐతగాని అంజయ్య, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి, సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, పగిడిమర్రి అజయ్, మార్తి కోటి, చల్లగుండ్ల భద్రయ్య, రాంబాబు, పెద్దపాక ముత్తయ్య, వంగూరి బాలాజీ, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**కారేపల్లి, జూన్ 27 (మనం న్యూస్) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అక్తర్ పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అక్తర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ అవేర్నెస్ లో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన విగ్నేష్, కార్తీక్ లు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రంతో పాటు ఐదు వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక చేశారు అన్నారు. భవిష్యత్తులో సైతం పాఠశాల విద్యార్థులు ఇదేవిధంగా అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో ప్రోత్సహిస్తామన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ విజయకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఆర్ పై అవగాహన

**ఎర్రుపాలెం,జూన్27(మనం న్యూస్):** మండలకేంద్రంలోని రైతువేదికనందు బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డాక్టర్ వీరబాబు, ఎంపీపీ దేవరకొండ శిరీష ఆధ్వర్యంలో రెండవరోజు సి.పి.ఆర్ పై పోలీస్ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలు, ఏ.ఈఓ లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సి.పి.ఆర్ పై అవగాహన కలిగిఉండాలని సమాజములో ఎవరైనా గుండెపోటుకుగాని, శ్వాస తీసుకోలేని ప్రమాదాలకు గురైనప్పుడు 108 ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చేలోపల సి.పి.ఆర్ చేస్తే వారు ఆసుపత్రికి చేరేలోపు వారిని ప్రాణాపాయం నుంచి కాపాడావచ్చని వివరించారు. ఎం.పి.పి దేవరకొండ శిరీష మాట్లాడుతూ వైద్యసిబ్బంది నిర్వహిస్తున్న సి.పి.ఆర్ కార్యక్రమాన్ని మనమంతా అవగాహన చేసుకొని ప్రజలు ఆకస్మాతగా ప్రమాదాలకు గురైనప్పుడు సి.పి.ఆర్ ద్వారా వారి విలువైన ప్రాణాలను కాపాడగలుగుతామని దీనిని సామాజిక భాద్యతగా గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సదాశివరావు, ఏపీవో నాగరాజు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య,సూపర్ వైజర్ జె.వెంకటేశ్వరావు,ఎర్రుపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ,హెల్త్ అసిస్టెంట్లు శాయిరెడ్డి,సుధాకర్,గాంధీరెడ్డి,వెంకటేశ్వరెడ్డి,మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.






# పొంగులేటి సభా స్థలిని పరిశీలించిన చావా శివరామకృష్ణ

## కాంగ్రెస్ అభిమానుల్లో నూతనోత్సాహం

**తిరుమలాయపాలెం, జూన్ 27 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభా స్థలిని పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి పాలేరు నియోజక వర్గ నాయకులు చావా శివరామకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో సుమారు 100 ఎకరాల స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 50 ఎకరాల్లో వెహికల్ పార్కింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. పాలేరులో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగలబోతోంది.

# ఆపరేటర్ల ట్రాన్స్ఫర్లను నిలుపుదల చేసిన యాజమాన్యం

## స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సింగరేణి డైరెక్టర్ (ఫా) తో మంతనాలు

## నిలిచిన బదిలీలు



**ఇల్లందు, జూన్ 27 (మనం న్యూస్):** ఇల్లందు జెకెఓసి నుండి ఇటీవల 10 మంది జూనియ ఈపి ఆపరేటర్లను ట్రాన్స్ఫర్ చేయడానికి మేనేజ్మెంట్ నోటీసు వేసింది. ఈ సంద్భంగా టీబీజీకేఎస్ అధికారులను కలిసి ట్రాన్స్ఫర్ ఆపమని లెటర్పెట్టి, వ్యక్తిగతంగా వారిని కలిసి ఆపరేటర్లు ట్రాన్స్పర్ కోసం అభ్యర్థన చేసింది. అలాగే స్థానిక శాసన సభ్యురాలు వారిప్రియ నాయక్ డైరెక్టర్ (ఫా)ని కలిసి ఆపరేటర్లు ట్రాన్స్ఫర్లు ఆపమని కోరింది. అలాగే కొత్తగా బాధ్యతలు తీసుకున్న జిఎం, జన్ ఆనంద్ ని కూడా ఎమ్మెల్యే ఈ ట్రాన్స్ఫర్ లను నిలుపుదల చేయమని ప్రత్యేకంగా కోరింది. జిఎం ఇల్లందు జీకే ఓ సి లో ఇంక మిగిలి ఉన్న బొగ్గు నిల్వలు తీయడానికి డైరెక్టర్స్ పెర్మిషన్ తీసుకోవటం, పని ప్రదేశాలను స్థానిక పరిస్థితులను పై అధికారులకు వివరించి, అపరేటర్లును తగ్గిస్తే ఉత్పత్తి పై ప్రభావం పడుతుందని వివరించి, అపరేటర్ల ట్రాన్స్ఫర్ ల కు బ్రేక్ వేశారు. ఈ సందర్భంగా ఇల్లందు నుండి ఆపరేటర్లు ట్రాన్స్ఫర్ కాకుండా చేసిన ఎం.ఎల్.ఎ హరిప్రియ నాయక్ కి, డైరెక్టర్స్ కు, ప్రత్యేక చోరువ తీసుకున్న ఇల్లందు జిఎం జాన్ ఆనంద్ కి టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ కృతగ్నతలు తెలిపారు. ఇల్లందు ఉత్పత్తి ఉత్పాదకత లకు సహకరించి, సింగరేణి ప్రగతికి పారిశ్రామిక శాంతికి సహకరిస్తామని అలాగే కార్మికులు కూడా మన ఇల్లందు పేరును నిలబెట్టే విధంగా రక్షణ ఉత్పత్తి లక్షల సాధనకు కృషి చేయాలనికోరారు.

**సెక్యూరిటీ పోస్టులు మంజూరు**

టీబీజీకేఎస్ కృషి ఫలితంగా ఒక్కొక్కటి 1,12,209 ధరగల ఐదు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గార్డ్ చెక్ పోస్టులు ఇల్లందుకు మంజూరు అయ్యాయని ఇల్లందు కార్మిక సంఘం టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం సింగరేణి వ్యాప్తంగా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గార్డ్ చెక్ పోస్టులు 60 మంజూరు అయ్యాయినీ. ఐరన్ చెక్ పోస్టులలో ఇబ్బంది పెడుతున్న గార్డులకు ఇది శుభవార్త అని, అలాగే ఇల్లందు కే ఓ సి చెక్ పోస్టు కు కూడా టెండర్ పిలవటం జరిగిందని త్వరలో దాని పనులు కూడా మొదలవుతాయని తెలిపారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది ఇబ్బందులు తొలుగుతాయి అని..అలాగే ఇల్లందులో అన్ని చెక్ పోస్టుల్లోకి త్వరలో కొత్త ఫర్నీచర్ వస్తుందని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తెలిపారు. గారడ్స్ అవసరాల పట్ల శ్రద్ధ చూపించి టీబీజీకేఎస్ సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన డైరెక్టర్ పా బలరాం కి, సెక్యూరిటీ జి ఎం హనుమంతరావు కి, ఇల్లందు జిఎం, జాన్ ఆనంద్ కి, ఎస్ ఓటూ జి ఎం మల్లయ్య కి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి కి టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ ధన్యవాదాలు తెలిపారు.

# బి కే బజార్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణను వెంటనే తొలగించాలి

**ఖమ్మం, జూన్ 27 మనం న్యూస్) :** స్థానిక ఖమ్మం 42వ డివిజన్లో పీకే బజార్ లో మంచినీళ్ళ బావి సుమారు 100 సంవత్సరాల నుండి ఉండేది దాని చుట్టుపక్కల ఎస్సీ కమ్యూనిటీ కుటుంబాలు మొత్తం ఆబావిలోని నీళ్లను వాడుకొని నివసించేవారు గత ఆరు సంవత్సరాల క్రితం బావిని పూడ్చివేసి అట్టి స్థలంలో కమిటీ హాల్ కోసం మునిసిపాలిటీలో 10లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుండి మంజూరు చేసి టెండర్ ని పిలవడం జరిగింది. అనివార్య కారణాల వలన కాంట్రాక్టర్ కమిటీ హాల్ ను నిర్మించలేకపోయారు. అట్టి స్థలంలో స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల తన లెటర్ ప్యాడ్ మీద రాసి మేయర్ అనుమతి కోసం పంపారు దానిని మేయర్ పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ఈలోగా దాని పక్కన ఉన్న స్థలం శ్రీ ఆవిశా హాస్పిటల్ యజమాని ఐన పారా నాగేశ్వరరావు కొంత భాగాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టి గేటు నిర్మించారు. ఈ ఆక్రమణ కు గురైన ప్రహరీ గోడను తొలగించి యధావిధిగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు నిర్మించి ఇవ్వవలసిందిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజాకు వినతి పత్ర ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొంతేటి వీరభద్రయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ పెరుగు వెంకటరమణ, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, జిల్లా నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ బీసీ అధ్యక్షులు కనకబండి రవీందర్, స్థానిక మాల మహానాడు నాయకులు ఫిరంగి రాములు, సవ్వడి వాసు, దర్గయ్య, శ్రీధర్,వెంకటేశ్వర్లు, కొర్లపాటి శ్రీను, కార్పొరేటర్ విజయనిర్మల, శేషగిరి తదితరులు పాల్గొన్నారు



# రవికుమార్‌కి అండగా నిలిచిన ఉపాధ్యాయులు

**కారేపల్లి రూరల్, జూన్ 27 (మనం న్యూస్) :** చీమలపాడు ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన దుర్ఘటనలో కాలు కోల్పోయిన మండల పరిధిలోని వెంకటియ్య తండ గ్రామానికి చెందిన ఆంగోత్ రవికుమార్ కు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. మరొక కాలు కు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుని, చికిత్స పొందుతున్న ఆంగోత్ రవికుమార్ ను వెంకటియ్య తండా గ్రామంలో వారి ఇంటి వద్ద గ్రామంలో ఉన్న యుపిఎస్ ఉపాధ్యాయులు పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ రామయ్య మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ పాఠశాలలో జరిగే కార్యక్రమంలో సైతం ఉత్సాహంగా పాల్గొనే రవికుమార్ కు ఈ సంఘటన జరగడం బాధాకరమని అన్నారు.



త్వరగా కోలుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.రవికుమార్ ను పరామర్శించిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ రామయ్య తో పాటు ఉపాధ్యాయులు మునియా, సరోజిని, రాజేశ్వరి, సరిత ఉన్నారు.



# గెలుపు ఓటములు సహజం

## క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం : ఎంఎల్ఏ మెచ్చా



**దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్) :** మండలంలోని పెద్దగొల్లగూడెంలో జరిగిన సిసన్ 6 క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజయం సాధించిన టైమ్ లకు క్యాష్ ప్రైస్ మరియు ట్రోఫీలను అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అందజేసారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిని జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు రెండోవ బహుమతిని,మాజీ ఎంపీటీసీ జలగం వాసు మూడోవ బహుమతి,మండల అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు,అలాగే వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ , దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్ , పెద్దగొల్లగూడెం సర్పంచ్ , ట్రోఫీలను అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని,అందుకే ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారనీ,ఈరోజు అన్ని చోట్ల అందరూ క్రీడల్లో ముందున్నారని,క్రీడలలో పాటు చదువులో కూడా శ్రద్ధ తీసుకొని చదవాలని సూచించారు.ఎలాంటి సహకారం కావాలన్న ముందుంటానని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు టిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు

# ఆర్బిఐ క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటిన మర్కోడు పాఠశాల విద్యార్థులు

**ఆళ్లపల్లి, జూన్ 27 (మనం న్యూస్) :** టేకులపల్లి, ఇల్లందు, ఆళ్లపల్లి మండలల విద్యార్థులకు ఆర్బిఐ క్విజ్ పోటీలను ఆర్బిఐ వారు ఇల్లందులో నిర్వహించగా మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచిందనీ మర్కోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మర్కోడు పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు తరుణ్, సన్ని కిరణ్ లు పోటీలలో ప్రతిభ కనబరిచి 4000 రూపాయలు బహుమతిగా గెలుపొందారని ఉపాధ్యాయలు అభినందించారు, విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాందాస్, రాధా, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# గర్ల్స్ గురుకులాల్లో కేసీఆర్ కిట్ ను కొనసాగించాలి : ఎస్ఎఫ్ఐ

**ఖమ్మం రూరల్, జూన్ 27(మనం న్యూస్):** గర్ల్స్ గురుకులాల్లో విద్యార్థులకు గతంలో అందించిన కేసీఆర్ కిట్ ను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల ఎస్ బీసీఈ కళాశాలలో ఉన్న గురుకుల పాఠశాలను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థినిలకు బాత్రూంలో సరిగా లేవని,వాటర్ సమస్య తీవ్రంగా ఉందని గుర్తించామన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.శానిటరీ,నాప్కిన్స్ కోసం బడ్జెట్ కేటాయించాలన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు లేవని,సొంత భవనాలు లేకపోవడం వలన బాత్రూంల సమస్య ఎక్కువగా ఉందని,ప్రతి గురుకులానికి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకురాళ్ళు రాగిణి, సుమలత,నవ్య,సరళ, షరీఫా తదితరులు పాల్గొన్నారు.



# 30న కేటీఆర్ రాక – ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్



**మహబూబాబాద్, జూన్ 27(మనం ప్రతినిధి):** జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఈ నెల 30వ తేదీన జిల్లాకు రానున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద రూ. 50 కోట్లతో చేపట్టనున్న మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలిస్తూ పలు సూచనలు జారీ చేశారు. అనంతరం రూ 4.60 కోట్లతో నిర్మించిన వెజ్ అండ్ నాన్ వెజ్ మోడల్ మార్కెట్ ప్రారంభోత్సవం పనులను, రామచంద్రపురం కాలనీలో ఏ నుండి వై వరకు నిర్మించిన 25 రెండు పడక గదుల(200) ఇండ్ల నిర్మాణ బ్లాక్లు పనులు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. విద్యుత్తు లైన్ల పనులు పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్లాంటేషన్ వేగవంతంగా చేపట్టాలని, ఎత్తైన మొక్కలు నాటాలని ఇండ్ల వద్ద చిన్నపాటి పూల మొక్కలు నాటాలని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల మధ్య భాగాన్ని తెలంగాణ క్రీడా ప్రాంగణంగా అందంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ స్టేడియం సందర్శించి సభాస్థలి ఏర్పాట్ల పనులను అధికారులతోనూ భద్రత పనులను పోలీస్ శాఖ అధికారులతోనూ కలెక్టర్ సమీక్షించారు. భోజనాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డిఓ కొమరయ్య ,కార్యక్రమ నిర్వహణ నోడల్ అధికారులు సూర్యనారాయణ ,సుధాకర్ గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య, సిఐ లు సతీష్ ,ఫణిధర్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, పబ్లిక్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ కుమార్ క్రీడల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ పంచాయతీ అధికారి నర్మద, తాసిల్దార్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల పై సందేహాలను నివృత్తి చేసుకోవాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, జూన్ 27 (మనం ప్రతినిధి):** జిల్లాలో 1143 బ్యాలెట్ యూనిట్లు 886 కంట్రోల్ యూనిట్లు 870 వివి ప్యాట్లు పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేసినందున ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం ఈవీఎం గోడౌన్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఈవీఎంల పరిశీలన కార్యక్రమం చేపట్టి నందున ప్రజాప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.పది రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తున్నందున ప్రజా ప్రతినిధులు సకాలంలో విచ్చేసి పాల్గొనాలన్నారు. అదేవిధంగా భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాత్రి 7 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల విభాగ తహశీల్దార్ రాఘవరెడ్డి వివిధ పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ ఎండి పాషా కాంగ్రెస్ రజనీకాంత్ బిజెపి మల్లయ్య సిపిఎం రాజమౌళి సిపిఐ పెరుగు కుమార్ నవీన్ వైఎస్ఆర్సిపి రాములు రెవెన్యూ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...

**ఖమ్మం రూరల్, జూన్ 27(మనం న్యూస్):** మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలోని మారాల గండి నుంచి ముదిగొండ వెళ్లే లింక్ రహదారి పనులకు మంగళవారం తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డు పనులు నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్ బోడపట్ల వెంకన్న కు సూచించారు. ఈ రహదారి నిర్మించడం వల్ల గ్రామ రైతులకు చాలా సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు,రంజాన్,యర్రా నర్సింహా రావు,గజ్జి పట్టాభి,బోడపట్ల శ్రీను,సిరికొండ నగేష్, బోడపట్ల శ్రీను, నరేష్, బాబి, వెంకట్రావు, వీరభద్రం, గురునాథం, వెంకన్న, నూకల లింగయ్య, నాగేశ్వరరావు, విజయ్, గురవయ్య, సైదులు ,సైదయ్య,ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్య నాయకులను కలిసిన రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి

**ఖమ్మం రూరల్, జూన్ 27(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణారావు ఇంటి వద్ద కలిసి స్థానిక పార్టీ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. భట్టి పాదయాత్ర విజయవంతం చేయాలని, అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో యారబోలు శ్రీను కందుకూరి వెంకటనారాయణ భూక్యసురేష్ నాయక్ మహేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మ రూరల్, జూన్ 27 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ నందు సీఐ రాజి రెడ్డి ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శాలువాతో పుష్పగుచ్చం ఇచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తగూడెం సర్పంచ్ భుజంగ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొంపెల్లి మహేష్ బారుగూడెం గ్రామశాఖ అధ్యక్షులు వెన్నె బోయిన నాగరాజు గొల్లగూడెం గ్రామ నాయకులు హుస్సేన్ కస్నాతండా గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ కనుదుల అప్పిరెడ్డి రామకృష్ణ అనుముల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు..

# మనం మహబూబాబాద్



## రక్తదానం చేయండి.. సమాజానికి సేవకులు కండి

### ఆర్టీసీ డిఎం విజయ్, సిఐ సతీష్ కుమార్

**మహబూబాబాద్, జూన్ 27 (మనం న్యూస్) :** ఒకరికి రక్తదానం చేస్తే ముగ్గురికి. ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతామని మహబూబాబాద్ సీఐ సతీష్ కుమార్ అన్నారు . మంగళవారం మహబూబా బాద్ టీఎస్ఆర్టీసీ డిపోలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్ దంపతులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ. టి ఎస్ ఆర్ టి సి సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఎండి విసీ సజ్జనార్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు అందులో భాగంగా మహబూబాబాద్ డిపోలో ఆర్టీసీ కార్మికులతో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తీసుకున్న నినాదం మేరకు ఇంట్లో ఒకరు రక్తదానం చేయండి సమాజానికి సేవకులు కండి నినాదంతో ముందుకు సాగుతామని అన్నారు. రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్ దంపతులను సిఐ సతీష్ కుమార్ అభినందించారు. రక్తదాన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజానికి సేవకులుగా మారాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ డాక్టర్ హితీష్ కుమార్ బృందం ఆర్టీసీ ఉద్యోగులు లక్ష్మయ్య ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 27(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలో కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు జల్లేపల్లి వీరబాబు తమ్ముడు అజయ్ కుమార్ ఇందు వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి శ్రీచరణ్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర శ్రీనివాసరావు టీపీసీసీ డెలికేట్ అధ్యక్షులు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులుయరబోలు శ్రీను. కందుకూరి వెంకటనారాయణ. భూక్య సురేష్ ఉదర మహేష్. దాసరి వీరభద్రం. బుర్ర అఖిల్. గుర్రం రాజేష్. బుర్ర ఉపేందర్. దొంతగాని విక్రం. దొంతగాని యుగేందర్. ఊదర వీరన్న. జాలే గోపాలకృష్ణ నాదెండ్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు...

## భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలి



**ఖమ్మం రూరల్, జూన్ 27 (మనం న్యూస్) :** సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లా నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర (బుధవారం) నేడు పాలేరు నియోజకవర్గంలోకి అడుగు పెట్టనుందన్నారు. నాలుగు మండలాల్లోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.